ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 05-09-2025 సమయం 1810 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రంలో నూతన విద్యా విధానం అమలు చేయడానికి తమ ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.
2. 2047 సంవత్సరం నాటికి రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు.
3. తెలంగాణ రాష్ట్రం సులభతర వాణిజ్యానికి, పెట్టుబడులకు ఎంతో అనుకూలమైనదని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు.
4. మహమ్మద్ ప్రవక్త జన్మదినోత్సవమైన మిలాద్ ఉన్ నబీ ని రాష్ట్రవ్యాప్తంగా ముస్లిం సోదరులు ఈరోజు ఘనంగా నిర్వహించుకుంటున్నారు.

రేవంత్ రెడ్డి

విద్యాశాఖలో సమగ్ర సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఉందని, రాష్ట్రంలో నూతన విద్యా విధానం అమలు చేయడానికి తమ ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈరోజు గురుపూజోత్సవం సందర్భంగా రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు హైదరాబాద్ శిల్పకళావేదికలో ఆయన పురస్కారాలను ప్రదానం చేశారు. విద్యాశాఖ అత్యంత ప్రాధాన్యతతో కూడుకున్నదని అందుకే ఆ శాఖను తానే స్వయంగా పర్యవేక్షిస్తూ.. ప్రతి సమస్యను పరిష్కరిస్తున్నానని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉపాధ్యాయులు క్రీయాశీలక పాత్ర పోషించారని ఆయన గుర్తుచేశారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు మరింత బాధ్యతాయుతంగా నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించాలని ఆయన సూచించారు. ఈ విద్యాసంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం, ఉపాధ్యాయుల చొరవతో కొత్తగా 3 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరారని ఆయన వెల్లడించారు. ప్రైవేటు ఉపాధ్యాయుల కంటే ప్రభుత్వ టీచర్లకే బోధన నైపుణ్యాలు అధికంగా ఉంటాయని కాబట్టి.. ఉపాధ్యాయులు గురుతర బాధ్యతతో విద్యార్థులను తీర్చిదిద్దాలని ఆయన పిలుపునిచ్చారు.

DESK

టీచర్స్ డే రౌండప్

తల్లిదండ్రుల తర్వాత గురువుకే మన సంప్రదాయం ఉత్తమ స్థానాన్ని అందించిందని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఉపాధ్యాయుడి నుంచి రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితం అందరికీ ఆదర్శప్రాయమని ఆయన అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా నల్గొండలో ఉత్తమ ఉపాధ్యాయులను మంత్రి సన్మానించారు.

తరగతి గదుల్లోనే దేశభవిష్యత్తు రూపుదాలుస్తుందని, గురువులే సమాజానికి మార్గదర్శకులు అని వరంగల నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి, ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉత్తమ ఉపాధ్యాయుల్ని ఆమె ఘనంగా సన్మానించారు.

గురుపూజోత్సవ సందర్భంగా ములుగు జిల్లా కలెక్టరేట్ లో గురుపూజోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్ విచ్చేసి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలు అందజేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికి కలెక్టర్ హన్మంతరావు పురస్కారాలు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సమాజ నిర్మాణంలో గురువుల పాత్ర ఎంతో కీలకమైనదని, విద్యార్థుల భవిష్యత్తు రూపకల్పనలో ఉపాధ్యాయుల కృషి నిరూపమానమైనదని అన్నారు.

అసిఫాబాద్ జిల్లాలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలను ప్రదానం చేశారు.

PTC నల్గొండ, వరంగల్, ములుగు, యాదాద్రి, ఆసిఫాబాద్

హైదరాబాద్ గణేశ్ నిమజ్జనం

ట్యాంక్ బండ్ వద్ద రేపు వినాయక విగ్రహాల నిమజ్జనాల నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టింది. భారీ సంఖ్యలో పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేసింది. విగ్రహాలు నిమజ్జనం కోసం అధిక సంఖ్యలో క్రేన్ లను అధికారులు సిద్ధం చేశారు .

గణేశ్ విగ్రహాల నిమజ్జనం సందర్భంగా జీహెచ్ఎంసీ కమిషనర్ ప్రజలకు ముఖ్యమైన సూచనలు చేశారు. నిమజ్జన సందర్భంలో క్యూలైన్ల క్రమాన్ని పాటించాలని , పోలీసు శాఖ సూచనలను అనుసరించాలని , ట్రాఫిక్ డైవర్షన్ రూట్లను మాత్రమే వినియోగించాలని ఆయన సూచించారు. అత్యవసర పరిస్థితిలో 100, 108 నంబర్లకు ఫోన్ చేయాలని పేర్కొన్నారు.

గణేశ్ నిమజ్జనం సందర్భంగా జంట నగరాల వ్యాప్తంగా ట్రాఫిక్ సమస్య ఉత్పన్నం కాకుండా పోలీసులు ముందస్తు జాగ్రత్తలు చేపట్టారు.

భక్తులు ట్యాంక్ బండ్ కు చేరుకునేందుకు 600 ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు.

అలాగే హైదరాబాద్  లో రేపు    మెట్రో రైళ్ళ రాకపోకల సమయాన్ని పొడిగించా     రు. మొదటి ట్రైను రేపు ఉదయం   6 గంటలకు,, చివరి ట్రైన్ అర్ధరాత్రి ఒంటిగంటకు అన్ని టెర్మినల్ నుంచి బయలుదేరుతుంది

DESK

మంత్రి శ్రీధర్ బాబు

తెలంగాణ రాష్ట్రం సులభతర వాణిజ్యానికి, పెట్టుబడులకు ఎంతో అనుకూలమైనదని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ వీకెండ్- దుబాయ్ 2025లో భాగంగా యూనైటెడ్ అరబ్ ఎమిరెట్స్ లో నిర్వహించిన సౌత్ ఇండియన్ బిజినెస్ అచీవర్స్ అవార్డుల ప్రదానోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గల్ఫ్ పారిశ్రామిక వేత్తలు, ప్రవాస భారతీయులు భాగస్వామ్యం వహించాలని కోరారు.

దేశ జీడీపీలో తెలంగాణ వాటా 5 శాతం కన్నా ఎక్కువగా ఉందని జీఎస్డీపీ వృద్ధి రేటు గత ఆర్థిక సంవత్సరంలో 8.2 శాతంగా నమోదైంది. గత 18 నెలల్లో రాష్ట్రం ఏరోస్పేస్, లాజిస్టిక్స్, కృత్రిమ మేధ, పునరుత్పాదక ఇంధనం, లైఫ్ సైన్సెస్ వంటి రంగాల్లో 3.98 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులను ఆకర్షించిందని ఆయన వెల్లడించారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టే వ్యాపారవేత్తలకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల సహకారం అందిస్తుందని ఆయన పేర్కొన్నారు.

DESK

ఖైరతాబాద్-రేవంత్ రెడ్డి

దేశంలో ఎక్కడా లేనివిధంగా  రాష్ట్రంలోని గణేశ్ మంటపాలకు ఉచితంగా విద్యుత్తు ఇస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్  ఖైరతాబాద్ లోని శ్రీ విశ్వశాంతి మహా శక్తి గణపతిని ఆయన ఈరోజు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.  71  సంవత్సరాల క్రితం ఒక అడుగు ఎత్తు వినాయక విగ్రహంతో ఖైరతాబాద్ గణపతి ఉత్సవ కమిటీ ఈ వేడుకలను ప్రారంభించిందని   , ప్రతి ఏటా ఈ ఉత్సవాలను ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నందుకు నిర్వాహకులకు ఆయన అభినందనలు తెలిపారు.

DESK

ఉత్తమ్ కుమార్ రెడ్డి

ప్రపంచంలో అభివృద్ధి చెందిన నగరాలతో హైదరాబాద్ పోటీ పడుతోందని గ్లోబల్ సిటీగా హైదరాబాద్ రూపాంతరం చెందుతోందని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఈరోజు ఉత్తమ్ కుమార్ రెడ్డితో డెన్మార్క్ రాయబారి రాస్మస్ క్రిస్టేన్సన్ సమావేశం అయ్యారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఫార్మా రంగాలలో రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను డెన్మార్క్ రాయబారికి మంత్రి వివరించారు. వాణిజ్య, పారిశ్రామిక రంగాలలో భారత్, డెన్మార్క్ దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలోపేతం కావాలని.. ఆయన ఆకాంక్షించారు.

DESK

భట్టి విక్రమార్క

2047 సంవత్సరం నాటికి రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఇండియన్స్ స్కూల్ ఆఫ్ బిజినెస్ లో ఆయన ప్రసంగించారు. తెలంగాణ రైజింగ్ -2047 అనే నినాదంతో ప్రభుత్వం ముందడుగు వేస్తోందని, అన్ని రంగాల నుంచి సహకారాన్ని ఆకాంక్షిస్తున్నామని ఆయన అన్నారు. అలాగే విద్యారంగంపై ప్రభుత్వం అత్యధికంగా నిధుల్ని కేటాయించిందని, మనవ వనరులపై పెట్టుబడి రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి ఉపకరిస్తుందని ఆయన అన్నారు. రాష్ట్రంలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ISBలో ఐదు రోజుల పాటు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని రూపొందించి అమలు చేయాలని ఆయన కోరారు. తమ పరిశోధన, శిక్షణల ద్వారా రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలతో భాగస్వామ్యం వహిస్తున్నందుకు ఐఎస్బీకి ఆయన అభినందనలు తెలిపారు.

DESK